# భారతీయ జనతా పార్టీ

(సెంట్రల్ ఆఫీస్)

11, అశోక రోడ్, న్యూ ఢిల్లీ 110001

టెలిఫోన్ నెంబర్: 011-230705700; ఫాక్స్ : 011-23005787

## బీజేపి జాతీయ ఉపాధ్యక్షులు శ్రీ ముఖ్తర్ అబ్బాస్ నక్వి గారి పత్రికా ప్రకటన

**క్రొత్త ఢిల్లీ, ఫిబ్రవరి 27:** బీజేపి జాతీయ మండలి, జాతీయ కార్యవర్గ సమావేశాలను ఢిల్లీలో మార్చి 1 నుండి జరపనున్నది.

పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశం మార్చి 1 నాడు ఉండగా, దాని రెండు రోజుల జాతీయ మండలి సమావేశం మార్చి 2 న ప్రారంభం అవుతుందని, బీజేపి జాతీయ ఉపాధ్యక్షులు శ్రీ ముఖ్తర్ అబ్బాస్ నక్వి అన్నారు.

సమావేశాలు పార్టీ అధ్యక్షులు శ్రీ రాజ్నాథ్ సింగ్ గారి ప్రసంగంతో ప్రారంభం అయ్యి, దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక, సామాజిక, రాజకీయ సమస్యలను గురించి చర్చిస్తుందని శ్రీ నక్వి గారు చెప్పారు.

జాతీయ కార్యవర్గ సమావేశంలో నాలుగు భాగాలు ఉండగా, జాతీయ మండలి సమావేశంలో 9 భాగాలు ఉంటాయి, అని శ్రీ నక్వి గారు అన్నారు. ఈ మూడు రోజుల సమావేశాల్లో రాబోవు ఎన్నికలకోసం కావలసిన వ్యూహంను గురించి చర్చిస్తాము, దానికి సుశాసన్ సంకల్పం బీజేపి వికల్పం అనే నినాదంతో చేపట్టాలనుకొంటున్నాము.

ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితులు, దేశం ఎదుర్కొంటున్న సవాళ్ళను గురించి మండలి, కార్యవర్గం సమావేశాల్లో చర్చిస్తామని, శ్రీ నక్వి గారు అన్నారు. అవినీతి, కుంబకోణాలు, పెరుగుతున్న ధరలు, అంతరంగిక భద్రత, జాతీయ భద్రత వంటి విషయాలను చర్చిస్తాము. అయోధ్య, మంచి పరిపాలనను గురించి కూడా చర్చిస్తాము.

రాబోయే ఎన్నికల వరకు చేపట్టవలసిన కార్యాచరణ, వ్యూహం, సన్నద్ధాలు ఈ సమావేశాలలో నిర్ణయిస్తారు. పార్టీ కార్యకర్తలను ప్రజల వద్దకు వెళ్లాలని పిలుపునిస్తాము, సుశాసన్ సంకల్పం బీజేపి వికల్పం లక్ష్యంగా వారిని వచ్చే ఎన్నికల కోసం వ్యూహ రచనకు, సన్నీద్ధానికి పిలుపునిస్తాము.

జాతీయ మండలి, జాతీయ కార్యవర్గం సభ్యులు, రాజ్య సభ, లోక్ సభలలోని పార్టీ పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర అసెంబ్లీ సభ్యులు, రాష్ట్ర కార్య నిర్వాహకులు, మొర్చాల జాతీయ సమన్వయ కర్తలు, అన్ని జిల్లాల పార్టీ అధ్యక్షులు,

కార్యదర్శులు, బీజేపి మేయర్లు, జిల్లా పంచాయత్ అధ్యక్షులు, సంస్థాగత కార్యదర్శులు, ఈ సమావేశాల్లో పాల్గొంటారు. జాతీయ కార్యవర్గ సమావేశాన్ని క్రొత్త ఢిల్లీ లోని ఎన్.డి.ఎం.సి. హాలులో జరపగా, జాతీయ మండలి సమావేశం టల్కటోరా స్టేడియంలో జరగనున్నది.

**(ఒ.పి. కోహ్లి)**

కేంద్ర కార్యాలయ అధికారి